www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

**సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగు సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.**




3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 225 | శుక్రవారం | 10- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

# 11కు చేరుకున్న హెచ్ఎంపివి

**గత ఏడాదే మా ఆస్పత్రిలో 17 కేసులు నమోదయ్యాయి.. డాక్టర్ షాకింగ్ కామెంట్స్**




తొలిఅడుగు,పూణె : హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ హెచ్ఎంపివి వైరస్ కేసులు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో నమోదవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ వైరస్ కొత్తదేమీ కాదని గత ఏడాది డిసెంబర్లో 17 హెచ్ఎంపివి కేసులు నమోదయ్యాయని మహారాష్ట్రంలోని పూణెలోని ప్రభుత్వ సాసూన్ హాస్పిటల్‌కు చెందిన సివిల్ సర్జన్ డాక్టర్ నాగనాథ్ యెంపల్లె తెలిపారు. ఇదే విషయాన్ని మెడికల్ సూపరింటెండెంట్‌డాక్టర్ యల్లప్ప జాదవ్ కూడా ధృవీకరించారు. తమ ఆస్పత్రిలో 17 కేసులు ఉన్నాయని, వాటిల్లో ఎక్కువ శాతం పీడియాట్రిక్ కేసులేనని అన్నారు. అందువల్ల ఈ కేసులను ఎలా పరిష్కరించాలో, ఎలా చికిత్స అందిచాలో తమకు తెలుసని, ఎప్పటిలాగే ఎలాంటి అత్యవసర పరిస్థితికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. హెచ్ఎంపివి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో జాతీయ ఆదేశాల మధ్య పూణే జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు సాసూన్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. ఈ సమావేశానికి బారామతి సహా ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య 2

**భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను**


## ప్రారంభించిన ప్రధాని



తొలిఅడుగు, 18వ ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ సహా అతిథులు ఉండగా.. తొలి స్వాగత గీతం 'బసుధైవ కుటుంబం'ను ప్రదర్శించారు. అనంతరం విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎన్నారైలను 2

**ఛత్తీస్‌గఢ్‌లో**

# ఎన్‌కౌంటర్



తొలిఅడుగు, ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో 2


## సంచలనం సృష్టించిన ఘటన



- తిరుపతి తొక్కిసలాట ఘటనలో కుట్రకోణం ?
- ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

తొలిఅడుగు, తిరుమల : వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా తిరుమలలో జరిగిన తొక్కిసలాట ఘటన అందర్నీ కలచివేసింది. ఈ ఘటనలో పలువురు భక్తులు చనిపోవడం జనాలను బాధకు గురిచేసింది. బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ తోపులాటలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వైకుంఠ దర్శనం 2

# పిల్లల భద్రతపై ఆందోళన



- ☐ 16 ఏళ్లలోపు పిల్లల పరిస్థితి ఏమిటి?
- ☐ వేళకాని వేళలో సినిమా ప్రదర్శనా?
- ☐ 15 నిమిషాల వ్యవధిలో జనాన్ని ఎలా నియంత్రిస్తారు?
- ☐ 'గేమ్ చేంజర్'పై పిటిషన్‌లు.. హైకోర్టు ప్రశ్నలు.. నేడూ విచారణ
- ☐ పోలీసులపై ఇది అదనపు భారం కాదా?"

తొలిఅడుగు, హైదరాబాద్ : వేళకాని వేళలో అత్యంత ప్రజాదరణ కలిగిన సినిమాల ప్రదర్శనకు అనుమతివ్వడం ఎందుకని హైకోర్టు ప్రశ్నించింది. "తెల్లవారుజామున 4 గంటలకు ప్రదర్శించే సినిమాలకు వెళ్లే 16 ఏళ్లలోపు పిల్లల పరిస్థితి ఏమిటి? వారి ఆరోగ్యంపై చెడు ప్రభావం పడటం ఎంతవరకు సమంజసం?" అని నిలదీసింది. 16 ఏళ్ల లోపు పిల్లలను రాత్రివేళ సినిమాలకు రానివ్వకుండా అడ్డుకోవాలని వ్యాఖ్యానించింది. "రాత్రి సమయాల్లో భారీగా వచ్చే జనాలను అదుపు చేయడం ఎవరి బాధ్యత? పోలీసులపై ఇది అదనపు భారం కాదా?" అని ప్రశ్నించింది. ఒక షోకు మరో షోకు మధ్య 15 నిమిషాల వ్యవధి మాత్రమే ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 15 నిమిషాల వ్యవధిలో వందల మంది వాహనాలను తీసుకుని వెళ్లడం, వందల వాహనాలను పార్కింగ్ చేయడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించింది. ప్రస్తుత పిటిషన్‌లకు ప్రజాప్రయోజన వ్యాజ్య స్వభావం ఉందని, అదనపు షోలు, బెనిఫిట్ షోలు, 2

## తప్పు జరిగింది క్షమించండి



**దేవాలయాల్లో ప్రక్షాళన అవసరం: పవన్ కల్యాణ్**

తొలిఅడుగు, అమరావతి : తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "తప్పు జరిగింది.. క్షమించండి.. ఇంతమంది అధికారులున్నా ఆరుగురి ప్రాణం పోవడం సరికాదు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి మధ్య గొడవలున్నాయి" అని అన్నారు. మనుషులు చనిపోయారని, ఇది అరచే సమయమా అంటూ తన అభిమానులపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి సరైన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత టీటీడీ అధికారుల తప్పు ఉందన్నారు. దీనికి బాధ్యత తీసుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యా అన్నారు. జరిగిన దానికి చేతులు జోడించి క్షమాపణ కోరుతున్నానన్నారు. క్షతగాత్రుల కుటుంబాలకు టీటీడీ బోర్డ్ మెంబర్లు స్వయంగా వెళ్లి క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. కొంత మంది పోలీసులు కావాలని చేసినట్టుగా క్షతగాత్రులు చెప్తున్నారు. పోలీసులు

**నేను ఊరుకొన్న..**

# ఆయన వదిలి పెట్టడు




తొలిఅడుగు, తిరుపతి : తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా.. పదుల సంఖ్యలో గాయ పడ్డారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. కొంతమంది అధికా రులు బాధ్యత లేకుండా పని చేయడం వల్లే.. తిరుపతిలో తొక్కిసలాట ఘటన చోటు చేసుకుందని ఆయన పేర్కొ న్నారు. ఆ క్రమంలో డీఎస్పీ రమణకుమార్‌తోపాటు గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డిలను సస్పెండ్ చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఎస్పీ సుబ్బారాయుడు, జేఈవో గౌతమీలపై బదిలీ వేటు వేస్తున్నామని తెలిపారు. తిరుపతి తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న 2

## నాలుగైదు ప్రశ్నలను నలభై రకాలుగా అడిగారు



ఏసీబీ విచారణ అనంతరం కేటీఆర్

తొలిఅడుగు, హైదరాబాద్ : రేవంత్ రెడ్డి రాసిచ్చిన నాలుగైదు ప్రశ్నలను ఏసీబీ అధికారులు నలభై రకాలుగా అడిగారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఏసీబీ అధికారులు కొత్తగా అడిగిందేమీ లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఏసీబీ విచారణ ముగిసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఏసీబీ వాళ్లు అడిగిన అన్ని ప్రశ్నలకు అవగాహన మేరకు, తెలిసిన 2

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి

## 11కు చేరుకున్న హెచ్‌ఎంపివి

మొదటిపేజీ తరువాయి

కళాశాలలు, సివిల్ ఆసుపత్రుల నుంచి వైద్యులు హాజరయ్యారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేయాలని, కేసులను పర్యవేక్షించడానికి, ట్రాక్ చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అయితే హెచ్‌ఎంపివి నిర్ధారణ పరీక్షలు ఖర్చుతో కూడుకున్నవని, ఒక్క పరీక్షకు రూ.17 వేల వరకు ఖర్చవుతుందని పేర్కొన్నారు. తమ హాస్పిటల్ జాతీయ ఇన్‌స్టిట్యూట్ అయినందున కేసుల భారాన్ని స్వీకరించమని హెచ్‌ఎంపివిని అభ్యర్థిస్తామన్నారు. ఇలాంటి జాతీయ/అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీ సమయాల్లో సాయం చేసేందుకు వారు ఎల్లప్పుడు ముందుకు వస్తారని అన్నారు. ఇప్పుడు కూడా కేసులను ట్రాక్ చేయడానికి, పర్యవేక్షించడానికి, నిఘాను సులభతరం చేయడానికి వారి సహాయం తీసుకుంటామని వెల్లడించారు.

దీనిపై జిల్లా కలెక్టర్ జితేంద్ర దూడిని మాట్లాడుతూ..హెచ్‌ఎంపివి వైరస్ వల్ల భయపడాల్సిన అవసరం లేదు. ఇది కొత్తదేమీ కాదని గతేడాది కూడా 17 కేసులు నమోదైనప్పటికీ వ్యాప్తి విస్తృతంగా కాకుండా కట్టడిలోనే ఉంది. అందువల్ల వైరస్ పూర్తి స్థాయి మహమ్మారిగా మారే ఛాన్స్ చాలా తక్కువని అన్నారు. కాబట్టి ఎలాంటి భయాందోళనలకు గురికావల్సిన అవసరం లేదన్నారు. కాగా ప్రస్తుతం దేశంలో హెచ్‌ఎంపివి కేసుల సంఖ్య 11కి పెరిగాయి. బెంగళూరులో రెండు, గుజరాత్‌లో ఒకటి, చెన్నైలో రెండు, కోల్‌కతాలో మూడు, నాగ్‌పూర్‌లో రెండు, ముంబైలో ఒకటి చొప్పున నమోదయ్యాయి.

## భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన ప్రధాని

ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విదే శాంగ మంత్రి ప్రసంగం అనంతరం ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చర ణ్ మాఝీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రావ డంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సద స్సులో రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగాలూ ప్రవాస సమాజాన్ని ఉద్దేశి ంచి ప్రసంగించారు. ఈరోజు ఉద యం 10.45 గంటల ప్రాంతంలో ప్రవాసీ భారతీయ దివస్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించగా, తర్వాత ప్రవాసీ భారతీయ టూరిస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఆయన పచ్చజెండా ఊపి రిమోట్‌గా ప్రారంభించారు. తరువాత లను ఉద్దేశించి, మోదీ ఇలా అన్నారు. "మిత్రులారా, మేము మీ సౌలభ్యం, సౌకర్యానికి చాలా ప్రాముఖ్యతనిస్తాము. మీ భద్రత, శ్రేయస్సు మా మొదటి ప్రాధాన్యత. మన విదేశీ భారతీయులు ఎక్కడ ఉన్నా, సంక్షోభ సమయాల్లో వారికి సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము. నేటి భారత విదేశా ంగ విధానానికి మార్గదర్శక సూత్రా లలో ఇదీ కూడా ఒకటని పేర్కొన్నారు.

## నేను ఊరుకొన్న.. ఆయన వదిలి పెట్టడు

మొదటిపేజీ తరువాయి

క్షతగాత్రులను గురువారం సీఎం చంద్రబాబు పరామర్శించారు. అనంతరం సీఎం చంద్రబాబు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ ఘటనపై జ్యూడీషియల్ విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. తిరుపతిలో బాధాకరమైన ఘటన చోటు చేసుకొందన్నారు. ఈ తొక్కిసలాట ఘటన తన మనస్సును కలచి వేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. తిరుమల పవిత్రత కాపాడే బాధ్యత అందరిపైన ఉందని స్పష్టం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న క్షతగాత్రులను పరామర్శించానని ఆయన వివరిం చారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతాని తెలిపారు. తిరుమల దివ్య క్షేత్రమని.. దాని పవిత్రతను కాపాడుతామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ తొక్కిసలాట ఘటనపై ఈ రోజు కొన్ని నిర్ణయా లు తీసుకున్నామన్నారు. అలాగే ఉన్నతాధికారులకు కొన్ని సూచనలు సైతం చేశామని చెప్పారు. తిరుప తిలో రాజకీయాలు చేసేందుకు వీలు లేదని ఈ సందర్భంగా ఆయన కుండ బద్దలు కొట్టారు. ఇలాంటి ఘటనలు జరగ కూడదని ఓ భక్తుడిగా తాను కోరు కుంటు న్నట్లు తెలిపారు. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పు తప్పేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనాలోచిత నిర్ణయా లతో దేవుడిని అప్రతిష్టపాలు చేయొద్దని ఈ సం దర్భంగా ప్రజలకు ఆయన సూచించారు.

# సంచలనం సృష్టించిన ఘటన

మొదటిపేజీ తరువాయి

టికెట్ల కోసం ఉన్న ట్లుండి పెద్దసంఖ్యలో భక్తులు పోటెత్తారు. అక్కడ జరిగిన తోపులాటలో 48 మంది అస్వస్థతకు గురయ్యారు. గాయపడిన వారిని రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. సంచలనం సృష్టించిన ఈ ఘటనలో కుట్రకోణం దాగి ఉందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీని గురించి మరింతగా తెలుసుకుందాం.. తిరుమల తొక్కిసలాట ఘటనలో కుట్రకోణం దాగుందని సోషల్ మీడి యాలో అభిప్రాయలు వ్యక్తం అవుతున్నాయి. కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చడం, సర్కారుకు చెడ్డ పేరు తీసుకురావాలనే కుట్రతో కొందరు ఈ పనికి తెగబడినట్లు నెట్టింట వినిపిస్తోంది. దీనిపై ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి అనిత స్పందించారు. తొక్కిసలాట ఘటనలో కుట్రకోణం ఉందా? అని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాధ్యతా రాహిత్యంగా పనిచేసిన వారు ఎంతటి వారైనా సరే వాళ్ల మీద స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకుంటామని.. వదిలిపెట్టేది లేదని వార్నింగ్ ఇచ్చారు.

**– ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం**

తిరుపతి తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఏపీ సర్కారు భారీగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో ఫ్యామిలీకి రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. గాయపడిన వారికి మెరుగైన ట్రీట్‌మెంట్ అందిస్తామని మంత్రి తెలిపారు. కాగా.. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, అనిత, పార్థసారథి, ఆనం రామనాయణ రెడ్డి తదితరులు పరామర్శించారు. ఆ తర్వాత స్విమ్స్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ పొందుతున్న గాయపడిన వారిని మంత్రులు పరామర్శించారు.

# నాలుగైదు ప్రశ్నలను నలభై రకాలుగా అడిగారు

మొదటిపేజీ తరువాయి

మేరకు సమాధానం ఇచ్చాను. పూర్తిస్థాయిలో విచారణకు సహకరించాను. ఎన్నిసార్లు.. ఎప్పుడు పిలిచినా తిరిగి విచారణకు వస్తానని చెప్పాను. ఇది చెత్త కేసు.. విషయమే లేదు.. అని విచారణ అధికారులకు కూడా చెప్పాను. ఈ ప్రభుత్వం ఒత్తిడిలో మీరు ఏం చేస్తున్నారో మీకే తెలియట్లేదని చెప్పాను. అసంబద్దమైన కేసులో ఎందుకు విచారిస్తున్నారని అడిగాను. ఇవాళ పొలిటికల్ ప్రెజర్‌లో ఏదో సాధిస్తారనుకుంటే పొరపాటు అని చెప్పాను. మళ్లీ విచారణకు ఎప్పుడు పిలిచినా పూర్తిస్థాయిలో సహకరిస్తానను అని చెప్పాను. సీఎం రాసిచ్చిన నాలుగైదు ప్రశ్నలను నలభై రకాలుగా అడిగారు. కొత్తగా అడిగిందేమీ లేదు. డబ్బు పంపిన మాట వాస్తవమే.. కానీ కరప్షన్ ఎక్కడుంది అని అడిగాను. ఏసీబీ అధికారుల నుంచి సమాధానం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. దాదాపు ఆరున్నర గంటల పాటు కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు విచారించారు. తన లాయర్ రామచంద్రరావుతో కలిసి కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే.

## తప్పు జరిగింది.. క్షమించండి



మొదటిపేజీ తరువాయి

కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు నా దృష్టికి వస్తోంది. మరోవైపు కుట్రకోణాన్ని కూడా పరిశీలిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. పోలీసుల ఉదాసీనతపై సీఎంతో పాటు డీజీపీ దృష్టికి తీసుకెళ్తానన్న పవన్ కల్యాణ్, టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో, పాలకమండలికి మధ్య సమన్వయం లేదని తెలుస్తోందన్నారు. దేవాలయాల్లో ప్రక్షాళన అవసరమని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

## యూకే పర్యటనకు సీబీఐ కోర్టు గ్రీన్‌సిగ్నల్

మన గళం, అమరావతి : వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశాలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతిచ్చింది. ఈనెల 11 నుంచి 30వ తేదీ వరకు జగన్ యూకేలో పర్యటించనున్నారు. అక్రమాస్తుల కేసులో నిందితుడిగా ఉన్న జగన్ విదేశాలకు వెళ్లడానికి సీబీఐ కోర్టు అనుమతి తీసుకోవాలని గతంలో నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత ఏడాది మే 16వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ మధ్యలో లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ దేశాల్లో ఆయన పర్యటించి వచ్చారు. అనంతరం తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 3 నుంచి 25వ తేదీ వరకు యూకే వెళ్లేందుకు సీబీఐ అనుమతి కోరగా కోర్టు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు.

# పిల్లల భద్రతపై ఆందోళన

మొదటిపేజీ తరువాయి

రేట్లపెంపుపై ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని పేర్కొంటూనే గేమ్ ఛేంజర్ సినిమాకు అదనపు షోల ప్రదర్శనకు, టికెట్ల రేట్ల పెంపునకు అనుమతిస్తూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి మెమో జారీచేయడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో లంచ్‌మోషన్ రూపంలో పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్‌లపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్‌ల తరఫు న్యాయవాదులు మామిండ్ల మహేశ్, విజయ్‌గోపాల్ తదితరులు వాదిస్తూ తెలంగాణ సినిమా రెగ్యులేషన్ రూల్స్, జీవో 120కి విరుద్ధంగా తెల్లవారుజామున 4 గంటల షోకు అనుమతించడం, లైసెన్సింగ్ అథారిటీలు కాకుండా హోంశాఖ ముఖ్యకార్యదర్శి మెమో జారీచేయడం, టికెట్ల రేట్ల పెంపునకు అంగీకరించడం సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుష్ప–2 సినిమా ప్రదర్శన సంఘటనలను ప్రస్తావించారు. షోల ప్రదర్శన మధ్య వ్యవధి లేకపోవడం వల్ల భారీగా వచ్చే జనాలను అదుపు చేయడం కష్టంగా మారుతుందని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. పిల్లల



భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పలు ప్రశ్నలు వేసింది. తదుపరి విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

# మోహన్‌బాబుకు ఉపశమనం

తొలిఅడుగు, హైదరాబాద్ : జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఉపశమనం లభించింది. ఈ కేసులో తదుపరి విచారణ జరిగే వరకు మోహన్ బాబుపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని పోలీసు శాఖను సుప్రీం కోర్టు ఆదేశించింది. ఇందుకు సంబంధించి మధ్యంతర ఉపశమనం కల్పిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం మోహన్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు డిసెంబరు 23న కొట్టేసింది. దీంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఆ పిటిషన్‌ను గురువారం విచారించింది. మోహన్‌బాబు తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. ఘటన జరిగిన పరిస్థితులను వివరించారు. క్షణికావేశంలో మోహన్‌బాబు మైక్ విసిరారని తెలిపారు. బాధిత జర్నలిస్టును మోహన్‌బాబు ఇప్పటికే స్వయంగా పరామర్శించారని కూడా తెలియజేశారు. ఇందుకు, జర్నలిస్టు తరఫు న్యాయవాది స్పందిస్తూ.. మోహన్‌బాబు చేసిన దాడి వల్ల బాధిత జర్నలిస్టు ముఖానికి శస్త్రచికిత్స జరిగిందని, ఐదు రోజులు ఆస్పత్రిలోనే గడిపారని తెలిపారు. ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలని బెదిరించేందుకే మోహన్‌బాబు ఆస్పత్రికి వచ్చారని తెలిపారు. అనంతరం.. రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. మోహన్‌బాబు జర్నలిస్టును బెదిరించలేదని అన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం పరిహారం కావాలా? వద్దా? చూడాలని జర్నలిస్టు తరఫు న్యాయవాదిని కోరింది. జర్నలిస్టు న్యాయవాదితో మాట్లాడి, ఆయనకు ఏమి కావాలో చేస్తామని ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. అనంతరం మోహన్‌బాబుకు మధ్యంతర ఉపశమ నం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిన కోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 13కు వాయిదా వేసింది.

## బొరపట్ల గ్రామంలో బొగ్గుబట్టీల ఆక్రమాలు ప్రజల ప్రాణాలకు ముప్పు



తొలిఅడుగు, నర్సాపూర్, జనవరి 09 : బొరపట్ల గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బొగ్గుబట్టీలు గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రమైన సమస్యల మధ్య నెట్టేస్తున్నాయి. బట్టీల వల్ల వదులుతున్న పొగ, కాలుష్యం కారణంగా గ్రామంలోని చిన్న పిల్లలు శ్వాసక్రియ సమస్యలతో బాధపడుతున్నారు. పరిమితి లేకుండా నడుస్తున్న ఈ బట్టీల ప్రభావం వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు వంటి వారి ఆరోగ్యంపై తీవ్రంగా పడుతోంది. వాతావరణ కాలుష్యంతో పాటు నీరు, నేల కాలుష్యానికి కూడా కారణం అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలకు ప్రాధాన్యత లేకుండా ఆర్థిక ప్రయోజనాల కోసం ఈ బొగ్గుబట్టీలను నడుపుతున్న వారి పై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, బట్టీల కార్యకలాపాలను నియంత్రించి, ప్రజల ఆరోగ్యానికి సరైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## జనగామ అమ్మ ఫౌండేషన్



తొలిఅడుగు, జనగామ, జనవరి 09 : జనగామ పట్టణానికి చెందిన షూ ప్యాలెస్ యాజమానీ మొహమ్మద్ జుబేర్ కుమారుడు మొహమ్మద్ అలీ మొదటి పుట్టినరోజు పురస్కరించుకొని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతు భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు వృద్ధులకు ఒక పూట ఆకలిని తీర్చి పుట్టినరోజు జరుపుకుంటున్న మహమ్మద్ అలీ వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అమ్మ ఫౌండేషన్ టీం ప్రజలు యువత మీ మీ గ్రామాలలో పట్టణాలలో పెళ్లిరోజు పెళ్లిరోజు సందర్భంగా నిరాశ్రయులకు అనాథలకు అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమం ప్రతినిధి బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి నియోజకవర్గానికి మేడారం రిజర్వాయర్ రంగధాముని పల్లే చెరువు అనేవి గుండెకాయ వంటిది



తొలి అడుగు, ధర్మపురి, జనవరి 09 : గొల్లపెల్లి మండలం రంగధాముని పల్లే చెరువును గురువారం రోజున ఇరిగేషన్ అధికారులు మరియు మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ధర్మపురి నియోజకవర్గంలో తలపున గోదావరి నది ఉండి,ధర్మారం మండలంలో మేడారం రిజర్వాయర్ ఉండి కూడా గత ప్రభుత్వంలో ఉన్న పాలకులు ఇక్కడి ప్రాంత రైతాంగానికి సాగు నీటిని అందించలేకపోయారని,రంగాధముని పల్లే చెరువు పై ఆధారపడి వెల్గటూర్,గొల్లపల్లి,పెగడపెల్లి మండలంలోని సుమారు 20 గ్రామాలకు చెందిన 700 ఎకరాలకు పైగా అయకట్టును రైతులు సాగు చేసుకోవడం జరుగుతుంది,ధర్మపురి నియోజకవర్గానికి మేడారం రిజర్వాయర్ మరియు రంగధాముని చెరువు అనేవి గుండెకాయ వంటిదని,కానీ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ విప్ గా,మంత్రిగా వ్యవహరించి ఇక్కడి ప్రాంత నీటిని సిరిసిల్ల సిద్దిపేటకు తీసుకెళ్ళే విధంగా ఆలోచనలు చేశారు తప్ప ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రంగాధాముని పల్లె వద్ద ఒక రిజర్వాయర్ ఏర్పాటు చేసి రైతులకు సాగు నీరు అందించాలన్న ఆలోచన ఎన్నడూ చెయ్యలేదని,కాళేశ్వరం లింక్ 2 పేరుతో పెద రైతుల భూములను లాక్కొన్నారు తప్ప రైతులకు నీరు ఇవ్వలేదని,ఏ ప్రాజెక్టు కు వ్యయం ఎక్కువ అవుతుందో, కమిషన్లు ఎక్కడ వస్తాయో అక్కడే గత పాలకులు శ్రద్ధ పెట్టారని,ఏది ఏమైనా ఇక్కడి ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించే విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సీసీ విద్యార్థులకు అండగా నిలిచిన అత్తుఇమామ్

- విద్యార్థులు కోరడంతో పదివేల రూపాయలు విరాళం ఇస్తానని హామీ
- మానవత్వం చాటుకున్నారని విద్యార్థులు సంతోషం



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, జనవరి 09 : సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ సీసీ విద్యార్థులకు అండగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అండగా నిలిచారు. సిద్ధిపేట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ సీసీ విద్యార్థులు కూడా పాల్గొని చక్కని ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఎన్ సీసీ విద్యార్థులకు ఎలాంటి నిధులు ప్రభుత్వం కేటాయిస్తలేదని కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ దృష్టికి తీసుకువచ్చారు. జనవరి 26న పరేడ్ లో భాగంగా అవసరమైన పరికరాలు కావాల్సిన సామాగ్రి లేనందున పాల్గొన్న లేక పోతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున నిధులు ఇవ్వాలని కోరడంతో వెంటనే పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ స్పందించి పదివేల రూపాయలు అందిస్తానని హామీని ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటారని అన్నారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. విద్యార్థులు సమస్యలను పక్కనపెట్టి బాగా చదువుకొని రాణించాలని అన్నారు. త్వరలోనే నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ కూడా మీకు ఆర్థికంగా సహకరిస్తారని అన్నారు. ఎన్ సి సి విద్యార్థులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తమను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తమ సమస్య పరిష్కారమైందని అన్నారు. గత ప్రభుత్వంలో హామీలు ఇచ్చారు తప్ప ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని అన్నారు. అత్తుఇమామ్ పూజల హరికృష్ణ మానవత్వం చాటుకున్నారని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగు సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

- సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి




తొలిఅడుగు, జనగాం, జనవరి 09 : జనగామ .2025 జనవరి 25 26 27 28 తేదీలలో సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి ఈ మహాసభలకు జనగామ జిల్లా ప్రజలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కనుక రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం రోజున పార్టీ జిల్లా కార్యాలయంలో మహాసభ లకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం కనకా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలమైనప్పటికీ ప్రజల ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు.

ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రయత్నం చేయడం లేదన్నారు. విద్య వైద్యం అందుబాటులో లేకుండా పోతున్నది కార్పొరేట్ శక్తులకు విద్యా వైద్యం మంచి వ్యాపారంగా మారింది అన్నారు దీన్నిఆరికట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదన్నారు అలాగే చదువుకున్న యువతకు అందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు మహిళల సమస్యలు అనేకం ఉన్నాయి గృహింస హత్యలు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. వారి అభివృద్ధికి పాలకులు ప్రయత్నం చేయడం లేదన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రంలో వృత్తి దారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు దళితులు గిరిజనులు అభివృద్ధిలో దూరంగా ఉన్నారు దివ్యాంగుల కు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదు రైతులకు ఇచ్చిన మాటలు అమలు చేయడం లేదు తెలంగాణ రాష్ట్రంలో బూర్జువా పార్టీలైన. బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ దోపిడి వర్గాల కోసం పనిచేసే పార్టీలే అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన తెలంగాణ రాష్ట్రంలో బూర్జువ పార్టీలకు ప్రత్యామ్నాయంగా తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష పార్టీలు బలపడాలని దానికి అనుగుణంగా సిపిఎం రాష్ట్ర మహాసభలో చర్చ జరగబోతుందన్నారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ అహల్య జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ పుత్కనూరి ఉపేందర్ నాయకులు కళ్యాణం లింగం సుధాకర్ కళ్యాణ్ కనకచారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- అభివృద్ధి - సంక్షేమంతో ప్రభుత్వం దూసుకుపోతుంది - సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, జనవరి 09 : ఈ రోజు నారాయణరావుపేట మండలంలోని జక్కాపుర్ గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ విచ్చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఇదే ఇందిరమ్మ కాలనిలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన నాడు దళిత సోదరులు సీసీ రోడ్డు, డ్రైనేజీ అత్యవసరం ఉందని అన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొనే ఎక్కడ అయితే మాట ఇచ్చామో అక్కడే సిసి రోడ్డుకు భూమి పూజ చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విదంగా గ్రామానికి రెండు హైమాస్ట్ సోలార్ లైట్స్ ని సాంక్షన్ చేయించమని, అలాగే ఎస్సి రిజర్వుడు కోట నుండి 5 లక్షల సిసి రోడ్, 5 లక్షల డ్రైనేజీ పనులకు, శనిగకుంటా గ్రామానికి ఒక అంగన్వాడీ భవనాన్ని, అక్కడి ప్రైమరీ పాఠశాలకు పహరీ గోడ, నీటి వసతి, విద్యార్థులకు టాయిలెట్స్ పనులకు ప్రొసీడింగ్ వచ్చాక త్వరలోనే వాటికి కూడా భూమి పూజ కార్యక్రమం చేసుకుందాం అన్నారు.

అలాగే గ్రామ పంచాయతీకి మరమ్మత్తులకు కానీ,అవసరాన్ని బట్టి కుల సంఘాల భవనాలు కూడా రావడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.అనంతరం స్థానిక జక్కపూర్ గ్రామ గౌడ సోదరుల పిలుపు ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం పెండింగ్ లో ఉన్న పంక్షన్ హాల్ పనులను త్వరలోనే చేయిస్తామని హామీ ఇచ్చారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం సంవత్సర కాలమే అయ్యిందని, ఈ సంవత్సర కాలంలో కూడా ఎన్నిక పేరుతో దాదాపు మూడు నెలల సమయం ఎన్నికలకు పోయిందని మిగిలిన 9 నెలల్లోనే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టుందని, నిరంతరాయంగా ముఖ్యమంత్రి అలాగే మంత్రులు పనిచేస్తున్నారని, ఈ బీఆర్ఎస్ నాయకులు మాత్రం తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందేమో అనే అనుమానంతో గ్రామాల్లో ధర్నాలు చేస్తూ ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీదేస్తున్నారని, వారివి ప్రజల కోసం చేసే దీక్షలు కాదని, కేవలం తమ ఉనికిని కాపాడుకునే దీక్షలని ఏద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, డీసీసీ ఉపాధ్యక్షులు మంద పాండు, డీసీసీ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, మండల అధ్యక్షుడు బర్మ రామచంద్రము,నాయకులు బుచ్చెల్లి రవి, మహిళ అధ్యక్షురాలు దాసరి ఉమ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్, యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు కరుణాకర్, సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, ఎండీ ఇబ్రహీం,గుండెల్లి వేణు, పల్లె ప్రశాంత్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాట్ల రాజు, సినియర్ నాయకులు పల్లె శ్రీనివాస్,పల్లె పర్శరాములు,బిసి సెల్ నాయకులు తీగల భాస్కర్, ఎస్సి సెల్ అధ్యక్షుడు చుంచు కనకయ్య,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్రవంతి, సారుగు కనకయ్య, అంబటి విట్ఠల్ తదితరులు పాల్గొన్నారు.

# పతంగి మాంజ అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు

**- ఎస్ ఐ కే సుభాష్**




తొలిఅడుగు, హత్నూర, జనవరి 09 : హత్నూర మండలంలోని వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగి అమ్మకదారుల అందరికీ విజ్ఞప్తి చేస్తూ, ఎస్ఐ కే. సుభాష్ మాట్లాడుతూ.. పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ధనిర్వర్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 సెక్షన్ 5 ప్రకారం చైనా మాంజాను నిషేధించడం జరిగిందన్నారు. అదేవిధంగా చైనా మాంజాను అమ్మితే ఈ చట్ట ప్రకారం ఐదు సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా వైడ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 సెక్షన్ 41 ప్రకారం ఏడు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా ఉంటుందని నిషేదించడమైన చైనా మాంజాను అమ్మితే చట్టరిత్యా నేర అన్నారు. హత్నూర మండలంలో ఏ షాపులో అయినా చైనా మాంజా అమ్మితే 87126 56752 నెంబర్ కు తెలియపరచగలరని ఈ సందర్భంగా ఎస్సై సుభాష్ తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా రెండోసారి ఎన్నిక

**- సురగొని శేఖర్ గౌడ్**

తొలి అడుగు, చిన్న కోడూరు, జనవరి 09 : మండల పరిధి చంద్లాపూర్ గ్రామానికి చెందిన సురగోని శేఖర్ గౌడ్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా రెండవసారి ఎన్నిక అయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో భారత జనతా పార్టీని ముందుకు ముందుకు మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. నన్ను రెండోసారి మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఎంపీ రఘునాథన్ రావు, జిల్లా అధ్యక్షులు గంగడి మోహన్ రెడ్డి, భారతీయ పార్టీ మండల నాయకులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



తొలి అడుగు, పటాన్చెరు : పటాన్చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని మత్స్యకారుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందించడంతో పాటు, మత్స్యకారుల సొసైటీలో నూతన సభ్యత్వానికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఇస్నాపూర్ మత్స్యకార సహకార సంఘం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని వివిధ చెరువుల పరిధిలోగల మత్స్యకార సహకార సంఘంలో నూతన సభ్యత్వం అందించడం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పరిధిలోని పెద్ద చెరువు చేప పిల్లల పెంపకానికి అనువుగా లేదని సంబంధిత కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు నివేదిక ఇవ్వడం మూలంగా, చేప పిల్లలు పంపిణీ చేయడం లేదని మత్స్యశాఖ జిల్లా అధికారి నరసింహారావు ఎమ్మెల్యే జిఎంఆర్ కి తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. చేపల పెంపకం పైన పూర్తిగా ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు ఆర్థికంగా నష్టపోతారని, పెద్ద చెరువు కాలుష్యంపై సమగ్ర నివేదిక అందించాలని పిసిబి అధికారి గీతను ఆదేశించారు. పెద్ద చెరువుకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సభ్యత్వం అందించాలని అధికారులను ఆదేశించారు. పిసిబి నివేదిక అనంతరం పెద్ద చెరువు పరిధిలోని పరిశ్రమల ద్వారా మత్స్యకారులందరికీ ప్రతి ఏటా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రామచంద్రాపురం రాయసముద్రం చెరువు పరిధిలోని మత్స్యకార సహకార సంఘం సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ డి ఈ రామ స్వామి, ఇస్నాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుల

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు..

తొలి అడుగు, : మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే, బులియన్ మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. అయితే, బులియన్ మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి.. కొత్త ఏడాది ప్రారంభంలో కూడా ధరలు చుక్కలు చూపిస్తుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు..గోల్డ్ ధర స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర తగ్గింది.

# కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలి.



తొలి అడుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ రావులపాలెం 9: కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మంత్రివర్గం నుంచి తొలగించాలి. పార్లమెంట్ సాక్షిగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యంగ్యంగా మాట్లాడిన తీరుపై కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనా చేపట్టారు, గురువారం రావులపాలెం లో కొత్తపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రౌతు ఈశ్వరరావు (కాశి) ఆధ్వర్యంలో ఇందిరా కాలనీ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంనికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేంద్ర హెూం శాఖ మంత్రి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన గ్రంధి శేషగిరిరావు, కోట వాసు, ఆర్ కాశీ విశ్వనాథ్ పలువురు కాంగ్రెస్ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

ట్రూడో స్వయంకృతాపరాధములు

అతడు పది సంవత్సరాల క్రితం లిబరల్ పార్టీకి అనూహ్య విజయం చేపట్టిన నేతగా నీరాజనాలు అందుకున్నాడు. ఇప్పుడు అతని ఉనికి పార్టీని పాతాళానికి దించుతుందంటూ అదే పార్టీ నేతలు తూర్పారపడుతున్నారు. అతడే కెనడా ప్రధాని, 53 సంవత్సరాల జస్టిన్ ట్రూడో. ఇంటా బయటా తలెత్తిన పరిస్థితి కారణంగా ఉక్కిరి బిక్కిరితో పార్టీ, ప్రభుత్వ పదవి నుంచి తప్పుకొంటూ సోమవారం నాడు ఆకస్మికంగా రాజీనామా ప్రకటన చేశాడు. ఈ నెల 27న ప్రారంభం కావాల్సిన పార్లమెంటు సమావేశాలను మార్చి 24 వరకు సస్పెండ్ చేశారు. వెంటనే పార్లమెంటును రద్దు చేసి ఎన్నికలు జరపాలని ప్రతిపక్షం డిమాండ్ చేసింది. పార్లమెంట్ ప్రారంభం కాగానే ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెడతామని మూడు ప్రధాన పార్టీలు ప్రకటించాయి. అదే జరిగితే ప్రభుత్వ పతనం ఖాయం. ట్రూడో ప్రకటన వెలువడిన వెంటనే డోనాల్డ్ ట్రంప్ స్పందించాడు. అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా విలీనం కావటం మంచిదని గతంలో చేసిన ప్రకటనను పునరుద్ఘాటించాడు. అది అందరికీ మంచిదన్నాడు. రష్యా, చైనాల నుంచి పోటీని ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదన్నాడు. ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని ఎన్నుకొనేంత వరకు ట్రూడో పదవుల్లో కొనసాగుతాడు. వారం రోజుల్లో కొత్త నేతను ఎంపిక చేస్తామని లిబరల్ పార్టీ ప్రకటించింది. పార్టీలో తలెత్తిన కుమ్ములాటల కారణంగా పలుకుబడి పాతాళానికి పడిపోవటం, ఆర్థిక మంత్రి రాజీనామా, ఆర్థిక అనిశ్చితి, వాణిజ్య యుద్ధానికి డోనాల్డ్ ట్రంప్ ప్రకటన తదితర అనేక కారణాలతో ట్రూడో రాజీనామా ప్రకటన చేశాడు. పార్టీలో అంతర్గత పోరు కారణంగా వచ్చే ఎన్నికల్లో పార్టీని విజయ పథాన నడిపించటానికి తాను తగిన వాడిని కాదని, ఈ అంశంతో పాటు ప్రభుత్వంలో సంక్షోభం రాజీనామాకు కారణాలని ఆ సందర్భంగా చెప్పుకున్నాడు. రాజీనామా చేయటానికి ముందు అనేక మంది స్వంత పార్టీ ఎంపీలు గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ట్రూడో ఏ మాత్రం కొనసాగినా వచ్చే ఎన్నికల్లో ఓడిపోవటం ఖాయమని అనేక సర్వేలు వెల్లడించాయి. గడచిన రెండు ఎన్నికల్లోనూ లిబరల్ పార్టీ తక్కువ శాతం ఓట్లతో ఎక్కువ సీట్లు తెచ్చుకొని మైనారిటీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. న్యూ డెమోక్రటిక్ పార్టీ (ఎన్‌డిపి)కి 17.82 శాతం ఓట్లు 25 సీట్లు వచ్చాయి. ఈ పార్టీ మద్దతుతో ట్రూడో నెట్టుకొచ్చాడు.

గతేడాది సెప్టెంబరులో న్యూ డెమోక్రటిక్ పార్టీ మద్దతు ఉపసంహరించుకోవటంతో అస్థిర పరిస్థితి ఏర్పడింది. 2025 అక్టోబరు వరకు పార్లమెంటు వ్యవధి ఉన్నప్పటికీ ఏ క్షణంలోనైనా పార్లమెంటు రద్దు, మధ్యంతర ఎన్నికలు రావచ్చని భావించారు. అయితే సమస్యను బట్టి తాము మద్దతు లేదా వ్యతిరేకించటం చేస్తామని ఎన్‌డిపి ప్రకటించటంతో ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది. అయితే డిసెంబరు 16న ఉప ప్రధాని, ఆర్థిక మంత్రి క్రిస్టియా ఫ్రీలాండ్ రాజీనామాతో పాలక పార్టీలో లుకలుకలు తీవ్రమయ్యాయని చెప్పవచ్చు. పెరుగుతున్న ధరలు రోజువారీ జీవనాన్ని ప్రభావితం చేస్తున్నాయని రెండు సంవత్సరాల క్రితం 33 శాతం మంది కెనడా పౌరులు చెబితే 2024లో 45 శాతానికి పెరిగినట్లు సామాజిక సర్వే వెల్లడించింది. ఇళ్ల అద్దెలు భరించలేకుండా ఉన్నామని 38 శాతం చెప్పారు. 2021 నుంచి ధరల ద్రవ్యోల్బణం పెరుగుదల వలన ప్రతి ఐదుగురిలో ఒకరు సామాజిక సంస్థల నుంచి తక్కువగానో ఎక్కువగానో ఆహారాన్ని పొందినట్లు చెప్పారు. ఆర్థిక సమస్యలతో స్వల్పంగా లేదా తీవ్రంగా మానసిక ఒత్తిడికి గురైనట్లు 35 శాతం చెప్పారు. తక్కువ ఆదాయం వచ్చే వారిలో ఇలాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అద్దె ఇళ్లలో ఉండే వారిలో జీవన సంతృప్తి చాలా తక్కువగా ఉంది. వయసు మీరిన వారి కంటే యువత ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తేలింది. 25-44 సంవత్సరాల వయస్సులో ఉన్నవారిలో 55 శాతం మంది ధరల పెరుగుదల గురించి ఆందోళన వెల్లడించారు. వృద్ధులలో 28 శాతం ఉన్నారు. ఫుడ్ బ్యాంకులు, సామాజిక సంస్థల నుంచి ఆహారాన్ని పొందుతున్నవారు యువకులలో 46-47 శాతం ఉండగా వృద్ధులలో 27-28 శాతం ఉన్నారు. పిల్లలపై ధరల పెరుగుదల ప్రతికూల ప్రభావం గురించి చెప్పనవసరం లేదు. ఆర్థికంగా కెనడా తీవ్రమైన అనిశ్చితిని ఎదుర్కొంటోంది.

ధనిక దేశాల్లో తలెత్తిన సంక్షోభం 2008 నుంచి నేటి వరకు కెనడాలో అనిశ్చితి సూచిక తీవ్ర వడిదుడులకు లోనవుతున్నది. రెండు వేల సంవత్సరం నుంచి 2008 వరకు 50 నుంచి 200 మధ్య కదలాడగా తరువాత అది వంద నుంచి 400 మధ్య ఊగిసలాడింది. 2020 కరోనా సమయంలో గరిష్టంగా 690, గతేడాది 650గా ఉంది. ట్రూడో ప్రకటనతో ఈ ఏడాది అది మరింతగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటికీ అక్టోబరులోగా ఎన్నికలు జరగాల్సి ఉండగా పెట్టుబడిదారులు ఎలాంటి నిర్ణయాలు తీసుకొనే అవకాశం లేదు. తమ ప్రాజెక్టులను తాత్కాలింగా నిలిపివేయటం లేదా వాయిదా వేసుకొనే అవకాశాలు ఉన్నాయి. ఇది ఉపాధి మీద కూడా తీవ్ర ప్రభావం చూపటం అనివార్యం. నూతన నియామకాలు పరిమితం అవుతాయి. కరెన్సీ కెనడా డాలరు విలువ కూడా గత వారంలో పతనమై కొత్త రికార్డు నెలకొల్పింది. ప్రధాని రాజీనామా ప్రకటన తరువాత స్వల్పంగా పెరిగినప్పటికీ అనిశ్చితిలో కొనసాగవచ్చు. కెనడా అతి పెద్ద వాణిజ్య భాగస్వామి అమెరికా. దిగుమతి చేసుకొనే వస్తువులపై 25 శాతం పన్ను విధిస్తానని డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన గురించి తెలిసిందే. ఆర్థిక రంగంలో అనిశ్చిత పరిస్థితి ఉన్న కారణంగా దీని గురించి బేరమాడే శక్తి కెనడాకు తగ్గుతుంది. ట్రంప్ చర్య అమెరికా వినియోగదారుల మీద భారాలు మోపినప్పటికీ కెనడా ఎగుమతుల మీద కూడా ప్రతికూల ప్రభావం చూపనుంది. 1985 నుంచి రెండు దేశాల మధ్య వాణిజ్య లావాదేవీలలో కెనడా మిగులులో ఉంది. తమ వస్తువులను మరింతగా దిగుమతి చేసుకోవాలని అమెరికా ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. గత కొద్ది నెలలుగా పార్టీ ఎంపీలు అనేక మంది డిమాండ్ చేసినప్పటికీ రాజీనామాకు ససేమిరా అన్న ట్రూడో డిసెంబరులో జరిగిన పరిణామంతో దిగిరాక తప్పలేదు. ప్రధానితో తన విభేదాల గురించి ఫ్రీలాండ్ రాజీనామా లేఖలో వెల్లడించారు. రాజకీయ జిమ్మిక్కులు భారీ మూల్యం చెల్లిస్తున్నాయంటూ పరోక్షంగా చేసిన విమర్శల లేఖను బహిర్గతం చేయటంతో వత్తిడి మరింత పెరిగింది. ఈ ఏడాది బడ్జెట్ లోటు 20 బిలియన్ డాలర్లు ఉంటుందని అంచనా వేయగా అది 60 బిలియన్ డాలర్లకు పెరిగింది. బడ్జెట్ లోటు, ఆర్థిక అసమానతలను తగ్గిస్తానంటూ యువకుడిగా రంగంలోకి దిగిన ట్రూడోకు యువతరం బ్రహ్మరథం పట్టటంతో 2015లో ఘన విజయం లభించింది, ఆచరణలో దానికి భిన్నంగా వ్యవహరించాడు. తీవ్రమైన అవినీతి ఆరోపణలను కూడా ఎదుర్కొన్నాడు. ట్రూడో రాజీనామాతో పాలక లిబరల్ పార్టీ, ప్రతిపక్ష కన్సర్వేటివ్ పార్టీ నుంచి ప్రధాని పదవికి పోటీ పెరిగింది. మంత్రి పదవికి రాజీనామా చేసిన క్రిస్టియా ఫ్రీలాండ్, ప్రస్తుతం రవాణా శాఖ మంత్రిగా ఉన్న భారతీయ సంతతికి చెందిన అనిత ఇందిరా ఆనంద్, విదేశాంగ మంత్రి మెలీనా జోలీ కూడా ప్రధాన పోటీదారుగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్, బ్యాంక్ ఆఫ్ కెనడా గవర్నర్‌గా పని చేసి ట్రూడోకు సలహాదారుగా ఉన్న మార్క్ కార్నే కూడా రేసులో ఉన్నాడు. ప్రభుత్వానికి అపకీర్తి తెచ్చిన కార్బన్ పన్ను విధింపు ఇతగాడి సలహా మేరకే జరిగింది.

## సాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యం.

– చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి



తొలి అడుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ (ఆలమూరు) పెదపళ్ళ: రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చేసి సక్రమంగా సాగు జరిగే విధంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆలమూరు మండలం చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. జొన్నాడ మెయిన్ కాలనీ నుంచి వచ్చే పంట కాలువ ఇటీవల కాలంలో మూసుకుపోవడంతో ఆలమూరులోని ఆయకట్టుకు సాగునీరు ఇబ్బందులు ఏర్పడ్డాయి. సాగునీటి ఇబ్బందులను రైతులు చింతలూరు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి దృష్టికి తీసుకురావడంతో అయినా స్పందించి మూసుకుపోయిన కాలువను వెంటనే తవ్వకాలు చేసే కార్యక్రమం ప్రారంభించారు. సాగునీటి సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే తక్షణం స్పందించి పంటలకు సాగునీరు సక్రమంగా చేరే విధంగా చర్యలు తీసుకుంటానని శ్రీనివాస్ చౌదరి హామీ ఇచ్చారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్లు



తొలి అడుగు పరవాడ జనవరి 9 : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచేపురుపల్లి నుండి ఊటగడ్డ వచ్చే రహదారికి ఇరువైపులా కి.మీ పొడుగునా వేసిన చెట్లు చాలా వరకు చనిపోయి,ఎండిపోయిన కర్రలు రోడ్డుపై పడతున్నాయి. వాటిని తొలగించి కొత్త మొక్కలు వేసే బాధ్యత ఎవరు తీసుకోలేదు. వాటికి కిమీ పరిధిలో ఉన్న ఎన్టీపీసీ యాజమాన్యం కూడా ఎటువంటి ముందడుగు వెయ్యలేదు. దానివల్ల ఆ వైపుగా వెళ్తున్న ఆ చుట్టు ప్రక్కలగ్రామాల ప్రజలు మరియు ఎన్టీపీసీ లో పని చేస్తున్న ఉద్యోగులపై ఆ చెట్టు కొమ్మలు విరిగి పడుతున్నాయి.ఆ కొమ్మలు వాహన చోదకులపై పడటంచేత పలు వాహన ప్రమాదాలకు కూడా కారణమయ్యే అవకాశం ఉంది. ఏదైనా పెను ప్రమాదం జరగకముందే ,ఇప్పటికైనా సంబంధిత అధికారులు గానీ , ఎన్టీపీసీ యాజమాన్యం వారు గాని స్పందించి చనిపోయిన చెట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు వేసెట్టు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానిక గ్రామస్థులు కోరుచున్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవం మరియు ధార్మిక కార్యక్రమాలు




తొలి అడుగు పరవాడ జనవరి 9 : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక దేవాలయం కేంద్రంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పరవాడ సబ్ డివిజన్ ధర్మప్రచారక వెన్నల అప్పలనాయుడు మాట్లాడుతూ 10 వ తేదీ వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనం చేసుకోవడం వల్ల సాక్షాత్తు శ్రీ మహా విష్ణువే వచ్చి ఆశీర్వదించి నట్లు భావన, నేటి నుండి 26 తేదీ వరకు భారతమాత పూజ ప్రతి దేవాలయ కేంద్రంగా గ్రామ ధార్మిక జట్టు అందరూ కలిసి భారత మాత పూజ చేయాలి అని., ప్రతి గ్రామంలో భారత మాత పూజ చేస్తూ, 12 వ తేదీన స్వామి వివేకానంద జయంతి 10 గ్రామంలో దేవాలయ కేంద్రంగా చెయ్యాలని., ఇంకా జరగని కొన్ని గ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమం రెండు మూడు రోజులైనా ప్రారంభించాలని కోరారు. అనంతరం కూండ్రపు సన్యాసినాయుడు %డ% లక్ష్మి దంపతులకు జన్మించిన కుమారుడు ఋషి కేష్ పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో 14 గ్రామ పూజారి కూండ్రపు అప్పలనాయుడు (ఆర్ టి సి) పాద నమస్కారం చేసి పూజారి ఆశీర్వాదం తీసికున్నారు. అనంతరం అందరూ కలిసి ఋషి కేష్ ను దీవించి ఆశీస్సులు ఆశీర్వాదం ఇవ్వడం భగవంతుని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని కోరారు. ప్రతి గ్రామంలో పుట్టినరోజు , పెళ్లి రోజు కార్యక్రమాలు దేవాలయం కేంద్రంగా చేసుకొని భగవంతుని కరుణా కటాక్ష పొందాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు, కూండ్రపు నర్సింహమూర్తి, కడిమి శెట్టి శ్రీనివాసరావు, పైడిరాజు, అప్పలనాయుడు, నారాయణరావు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్దే లక్ష్యంగా సిబ్బంది పనిచేయలి - ఎంపీపీ పైల



తొలి అడుగు పరవాడ జనవరి 9 : స్థానిక పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాడ చీపురుపల్లి, పరవాడ పి.హెచ్.సి. లు సంయుక్తంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం పరవాడ పి.హెచ్.సి సమావేశ మందిరంలో పరవాడ మండల ఎంపీపీ %డ% ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా సిబ్బంది అందరూ అభివృద్ధి లక్ష్యంగా వైద్య సేవలు అందించాలి అని అన్నారు.ఆసుపత్రికి కిటికీలు మెస్సలు,తలుపులకు రిపేర్లు, బయో మెడికల్ వేస్టేజ్ కవర్స్, ఓ.పి స్లిప్స్ ప్రింటింగ్, మొదలుగునవి ఆసుపత్రి రోగులకు అవసరమైనవి ఏమైనా ఉన్నట్లయితే కొనుగోలు చేసి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రి ముందు గేటు దగ్గర, లోపల గ్రావెల్ వేయడానికి పేషెంట్స్ కూర్చోవడానికి షెడ్డు సిమెంట్ బెంచీలు, మొదలగు అవసరాలను గుర్తించి నివేదిక పంపించమని ఆమె తెలియజేశారు. ఆసుపత్రికి ఏ వ్యాధితో ఎక్కువ మంది వస్తున్నారు దాని తగ్గట్లు మందులను అందుబాటులో ఉంచుకోవాలని రోగులకు సేవ దృక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో పరవాడ సర్పంచ్ ఎస్. అప్పలనాయుడు భరణికం సర్పంచ్ కె.పూజ శేఖర్, ఎమ్మార్వో బి. వి. అంబేద్కర్, డాక్టర్. పి.హారిక, డాక్టర్.జయశ్రీ కరిష్మా డాక్టర్. క్రాంతి కుమార్, ఆశలు, స్టాఫ్ నర్సులు, ఇతర వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో చేపల వేటకి వెళ్ళి చనిపోయిన మత్స్యకారుడు కుటుంబానికి 25000 ఆర్థిక సహాయం చేసిన : గ్రామ సర్పంచ్ చింతకాయల



తొలి అడుగు పరవాడ జనవరి 9 : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ దిబ్బపాలెం గ్రామానికి చెందిన కొవిరి మసేను (30) తేది 29-12-2024 నాడు సముద్రంలో చేపల వేటకి వెళ్ళి ప్రమాదవశాత్తూ సముద్రం లో పడి చనిపోయినందున పెద్ద కర్మ సందర్భంగా ముత్యాలమ్మపాలెం సర్పంచ్, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రాష్ట్ర మత్స్యకార సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ,పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు తన సొంత నిధులు 25000 వేల రూపాయలు ఆ కుంటుంబానికి ఇచ్చి ఆదుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్రం ప్రభుత్వాలు నుండి రావలసిన ఎక్స్ గ్రేసియా డబ్బులను మంజూరు చేయించిస్తామని సూజాత ముత్యాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి అర్జిల్లి రవిదేవి, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు కోవిరి ముత్యాలు,మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు , కోవిరి బంగారు రాజు,అర్జిల్లి అప్పారావు , స్దానిక మత్స్యకార నాయకులు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రసంతో తీపి జంతికలు చేయండి.. పిల్లలు ఇష్టపడి మరీ తింటారు..



తొలిఅడుగు, ఆరోగ్యం : పండుగకు చేసే స్నాక్స్ కూడా చాలా స్పెషల్. ఎక్కువగా జంతికలు తయారు చేస్తూ ఉంటారు. వీటినే మురుకులు అని కూడా పిలుస్తారు. సాధారణంగా వీటిని కారంగా తయారు చేస్తారు. కానీ మనం వీటిని చెరుకు రసం కలిపి చేస్తే ఆహా ఆ రుచే వేరు. చాలా బాగుంటాయి. ఎక్కువగా పిల్లలకు మరింత నచ్చుతాయి. బాక్సులో వీటిని స్నాక్స్‌లా పెడితే బాక్స్ ఖాళీ అవుతుంది. సంక్రాంతి పండుగ దగ్గర పడింది. ఈ ఏడాది జనవరి 13వ తేదీ నుంచి పండుగ ప్రారంభం అవుతుంది. సంక్రాంతి పండుగ వస్తుందంటే అందరూ ఆంధ్రప్రదేశ్‌కి క్యూ కడతారు. ఇక్కడ వేసే కోళ్ల పందాలను చూడటం కోసం ఎక్కడి నుంచో వస్తారు. అలాగే పండుగకు చేసే స్నాక్స్ కూడా చాలా స్పెషల్. ఎక్కువగా జంతికలు తయారు చేస్తూ ఉంటారు. వీటినే మురుకులు అని కూడా పిలుస్తారు. సాధారణంగా వీటిని కారంగా తయారు చేస్తారు. కానీ మనం వీటిని చెరుకు రసం కలిపి చేస్తే ఆహా ఆ రుచే వేరు. చాలా బాగుంటాయి. ఎక్కువగా పిల్లలకు మరింత నచ్చుతాయి. బాక్సులో వీటిని స్నాక్స్‌లా పెడితే బాక్స్ ఖాళీ అవుతుంది. పిల్లల కోసం ఏం చేయాలా అని ఆలోచించేవారికి.. ఈ రెసిపీ పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. మరి ఈ తీపి జంతికలు ఎలా తయారు చేస్తారు? ఈ రెసిపీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడే చూద్దాం.

తీపి జంతికలకు కావాల్సిన పదార్థాలు: చెరుకు రసం, బియ్యం పిండి, నువ్వులు, ఉప్పు, బటర్ లేదా బేకింగ్ సోడా, ఆయిల్.

తీపి జంతికలకు తయారీ విధానం: ముందుగా ఓ గిన్నె తీసుకుని అందులో బియ్యం పిండి వేసుకోండి. అందులో కొద్దిగా ఉప్పు, నువ్వులు, బటర్ లేదా బేకింగ్ సోడా వేసి మొత్తం మిక్స్ చేసుకోవాలి. నీళ్లకు బదులు చెరు రసం వేసి మొత్తం పిండిని మిక్స్ చేసుకోవాలి. ఈ పిండిని చపాతీ పిండిలా కలుపుకోవాలి. పిండిని కలుపుకున్న తర్వాత ఓ పావుగంట పక్కన పెట్టాలి. ఈలోపు డీప్ ఫ్రైకి సరిపడా ఆయిల్ వేడి చేసుకోవాలి. ఆయిల్ వేడెక్కగానే.. జంతికల గొట్టం ద్వారా.. పిండిని తీసుకుని ఆయిల్‌లో వేసి ఫ్రై వేసుకోవాలి. వీటిని రెండు వైపులా ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. అంతే ఎంతో రుచిగా ఉండే చెరుకు రసం జంతికలు సిద్ధం. ఇవి చాలా రుచిగా ఉంటాయి. పిల్లలు మరింత ఇష్ట పడి మరీ తింటారు. అందులోనూ ఇందులో నువ్వులు కూడా ఉంటాయి. ఈ రెసిపీ ఆరోగ్యానికి చాలా మంచిది.

## ఎర్రచందనం ఆరోగ్య ప్రయోజనాలు

తొలిఅడుగు, ఆరోగ్యం : ఎర్ర చందనంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ వంటి లక్షణాలు పుష్కలంగా నిండివుంటాయి. ఎర్ర చందనం కలపతో విలావంతమైన ఫర్నీచర్ తయారు చేస్తారు. ఖరీదైన బొమ్మలు, సంగీత వాయిద్యాలను తయారు చేస్తారు. ఔషధాల తయారీలోనూ ఎర్ర చందనాన్ని ఉపయోగిస్తున్నారని ఆయుర్వేద ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఆయా లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఎర్ర చందనం చర్మ సమస్యల నుంచి కాపాడుతుంది. చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. శరీరంలో మంట, అధిక దాహం సమస్యలకు ఎర్ర చందనం చెక్ పెడుతుంది. దీర్ఘకాలిక దగ్గు, జలుబు ఎర్ర చందనంతో నయం అవుతుంది. నిపుణుల సూచన మేరకు ఎర్రచందనం వాడకంతో మధుమేహాన్ని నయం చేస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్ట్రిటిస్ సమస్యకు చికిత్స చేస్తుంది. ఇది నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కంటి వ్యాధులకు సహాయపడుతుంది. ఇది క్యాన్సర్‌తో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. ఇది అల్సర్ల నుంచి రక్తస్రావం కాకుండా నివారిస్తుంది. జుట్టు ఆరోగ్యానికి, పెరుగుదలకు సహాయపడుతుంది. శరీరానికి మంచి కూలింగ్ ఏజెంట్‌గా ఉపయోగపడుతుంది. ఎన్నో రకాల చర్మ సమస్యలను నయం చేయడంలోనూ ఎర్ర చందనం సహాయపడుతుంది. ఇది వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఎర్ర చందనంలోని యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉన్నందున ఇది పరాన్నజీవి సంక్రమణను నిరోధించగలదు. పాము కాటుకు, తేళ్లు కుట్టిన వాటికి లేపనంగా ఉపయోగించవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఎర్ర చందనంలో పలు రకాల ఖనిజాలు కూడా ఉన్నాయి. ఎర్రచందనం కాపర్, యురేనియం, స్ట్రోంటియం, కాడ్మియం, జింక్ వంటి ఖనిజాలను కలిగి ఉన్నందున ఎర్రచందనం అనేక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇవి గాయాలను నయం చేయడానికి, రక్తం గడ్డకట్టడానికి, థైరాయిడ్ పనితీరుకు, మీ శరీరం ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేయడానికి, నరాల కణాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభ ఆవిష్కృతం

- జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషా



తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆలమూరు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ,వైజ్ఞానిక ప్రదర్శనలతో ఆవిష్కృతమవుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషా అన్నారు.గురువారం ఆలమూరు డా. బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో మండల విద్యార్థుల చేత ఏర్పాటు చేయబడిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన పరిశీలించారు. మానవ ప్రగతికి సైన్స్ ఎంతో దోహదం చేస్తుందని, అందరూ శాస్త్రీయ అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ పి.రాంబాబు, ఎంపీడీవో రాజు, ఎంఈఓ భమిడిపాటి అప్పాజీ, బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ వి.లక్ష్మణరావు, నోడల్ అధికారి జి. సీతారామ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన కూటమి ప్రభుత్వ మట్టి మాఫియా




తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. 9/2025 కపిలేశ్వరపురం మండలం నారాయణ లంక గ్రామం లో కూటమి కి చెందిన తెలుగు దేశం నాయకులు ఎటువంటి అనుమతులు లేకుండా యాదేచ్ఛగా అక్రమ మట్టి త్రవ్వకాలు చేస్తున్నారు... మంగళవారం మండల సర్వ సభ్య సమావేశం లో సంబంధిత అధికారులను అనుమతి లేకుండా ఎ ర్యాంప్ నడిపిన తాగు చర్యలు తీసుకుంటాము అని మండలం తాసిల్దార్ హామీ ఇచ్చిన అధికారులు ఆదేశాలు బేకారాతు చేసి బుధవారం రాత్రి పుట్ట మట్టి ని అక్రమ రవాణా చేస్తున్నారు.అక్రమ మట్టి నీ తరలిచేదుకు ఉపయోగిచ్చే జేసీబీ యంత్రాలు లారీలు మట్టి తరలించే ప్రాతం లో ఉన్నపటికి అధికారులు నీమ్మకు నీరెతినాట్లు వ్యవహరిస్తున్నారు.. ఇదే విధంగా వ్యవహరిస్తే నేడు కూడా అక్రమ మట్టి తరలించే అవకాశాలు ఉన్నాయని ఇదే విధంగా అక్రమ మట్టి త్రవ్వకాలు జరిపితే మా లంక గ్రామాలు నది గర్భం లో కలిసి పోతాయి అని స్థానిక ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. సంబంధిత అంశంపై అధికారులు తగు చర్యలు తీసుకోని ఎడల జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేస్తామని స్థానికులు తెలిపారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# మీనాక్షిని మార్చేసిన ఒక్క ట్రోలింగ్



తొలిఅడుగు, సినిమా : ఏదో అనుకుంటాం కానీ సోషల్ మీడియా ట్రోలింగ్ తారల మీద చూపించే ప్రభావం కొన్నిసార్లు మాములుగా ఉండదు. పర్సనల్ గా తీసుకుని బాధ పడే దాకా వెళ్తుంది. హీరోయిన్ మీనాక్షి చౌదరి అనుభవాన్నే ఉదాహరణగా తీసుకోవచ్చు. వెంకటేష్ మాజీ ప్రియురాలిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14 విడుదల కాబోతున్న నేపథ్యంలో ప్రమోషన్లలో భాగంగా పలు ఆసక్తికరమైన కబుర్లు పంచుకుంటోంది. అందులో తన ఆలోచన విధానాన్ని మార్చేసిన ట్రోలింగ్ ఘటన గురించి చెప్పుకొచ్చింది. గత ఏడాది ఆమె విజయ్ గోట్ లో నటించిన సంగతి తెలిసిందే. కానీ అది పేరుకు బదులు రివర్స్ లో ట్రోలింగ్ తెచ్చింది.గోట్ లో విజయ్ కొడుకు పాత్రని ఏఐ వాడి సృష్టించడం అప్పట్లో హాట్ టాపిక్ అయ్యింది. తనకు జోడిగానే మీనాక్షి చౌదరి నటించింది. పెద్దగా ప్రాధాన్యం లేకుండా ఈజీగా విజయ్ చేతిలోనే చచ్చిపోయే పేలవమైన క్యారెక్టర్ ఇచ్చాడు దర్శకుడు వెంకట్ ప్రభు. ఇది చూసిన కొందరు నెటిజెన్లు తనను అకారణంగా టార్గెట్ చేసి బాధపెట్టారట. ఇది ఏ దశకు చేరుకుందంటే మీనాక్షి చౌదరి ఏకంగా డిప్రెషన్ కు లోనయ్యేంత. ఇలా కుమిలిపోతున్న టైంలో లక్కీ భాస్కర్ బ్లాక్ బస్టర్ ఒక్కసారిగా జాతకం మార్చేసింది. అందులో దుల్కర్ సల్మాన్ భార్యగా పెర్ఫార్మన్స్ కు స్కోప్ దక్కి సూపర్ హిట్ కొట్టేసింది. అప్పుడు కానీ మీనాక్షి చౌదరికి రిలీఫ్ దక్కలేదు. ఆ తర్వాత మట్కా, మెకానిక్ రాకీలు ఆశించిన ఫలితం ఇవ్వనప్పటికీ ప్రస్తుతం తన ఆశలన్నీ సంక్రాంతికి వస్తున్నాం మీద ఉన్నాయి.



# విశాల్ ఆరోగ్యంపై కుష్బు స్పందన

తొలిఅడుగు, సినిమా కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ తాజా చిత్రం 'మదగజరాజ'. సుమారు 11 ఏళ్ల తరువాత ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఇటీవల ఈచిత్ర ప్రమోషన్ కార్యక్రమానికి విశాల్ హాజరయ్యారు. ఆ కారక్రమంలో ఆయన చాలా అనారోగ్యంగా కనిపించారు. మాట్లాడుతున్నప్పుడు చేతులు వణికాయి. ఇవి చూసిన అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. విశాల్ త్వరగా కోలుకోవాలంటూ సోషల్‌మీడియాలో ప్రకటనలు చేశారు. అవి బాగా వైరల్ అయ్యి, విశాల్ ఆరోగ్యంపై అనేక కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీనియర్ నటి కుష్బు, విశాల్ ఆరోగ్యంపై స్పందించారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమె విశాల్ ఆరోగ్యం గురించి మాట్లాడారు. 'విశాల్‌కు ఢిల్లీలో ఉన్నప్పుడే ఫీవర్ వచ్చింది. ఆ విషయం ఎవరికీ తెలియదు. కానీ, 'మదగజరాజ' సినిమా 11 ఏళ్ల తర్వాత రిలీజ్ అవుతుందని అనారోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా ఈవెంట్‌కు వచ్చారు. ఆ రోజు విశాల్ డెంగ్యూ ఫీవర్‌తో బాధ పడుతున్నారు. జ్వరంతో ఎందుకు వచ్చారని అడిగాను. '11 ఏళ్ల తర్వాత ఇది ప్రేక్షకుల ముందుకు వస్తోంది. దీనికి కచ్చితంగా రావాలనుకున్నాను' అని చెప్పారు. 103 డిగ్రీల జ్వరం కారణంగా వణికిపోయారు. ఆ ఈవెంట్ పూర్తికాగానే మేం విశాల్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లాం. ఇప్పుడు కోలుకుంటున్నారు. ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదు. కొంతమంది యూట్యూబర్స్ వ్యూస్ కోసం విశాల్ ఆరోగ్యంపై తప్పుడు వార్తలు రాస్తున్నారు. సెలబ్రిటీల విషయంలో నిజానిజాలు తెలుసుకోకుండా తేలికగా వదంతులు రాసేస్తున్నారు' అని ఆమె అసహనం వ్యక్తం చేశారు.

# ట్రెండుని పట్టేసుకున్న 'హైందవ'




తొలిఅడుగు, సినిమాఅల్లుడు అదుర్స్ తర్వాత తెలుగులో దర్శనం లేకుండా మాయమైపోయిన బెల్లంకొండ సాయిశ్రీనివాస్ ఛత్రపతి హిందీ రీమేక్ కోసం విలువైన సమయాన్ని బోలెడు ఖర్చు పెట్టాడు. అయినా ఫలితం దక్కలేదు కానీ తర్వాత టాలీవుడ్ కెరీర్ వైపు సీరియస్ గా దృష్టి పెట్టాడు. ఒకేసారి నాలుగు సినిమాలకు కమిటై యమా బిజీగా ఉన్నాడు. వాటిలో మొదటిది భైరవం ఫిబ్రవరిలో విడుదల కానుంది. తమిళ సూపర్ హిట్ గరుడన్ రీమేక్ గా రూపొందిన ఈ విలేజ్ డ్రామాలో నారా రోహిత్, మంచు మనోజ్ తో కలిసి స్క్రీన్ పంచుకున్నాడు. ఇవాళ మరో కొత్త మూవీహైందవ టీజర్ ని లాంఛ్ చేశారు. కాన్సెప్ట్ ఏంటో చూపించారు.అనగనగా వందల సంవత్సరాల నాటి ఒక పురాతన గుడి. దాని మీద దుండగుల కన్ను పడుతుంది. ఏకంగా దాన్ని తగలబెట్టే సాహసం చేస్తారు. ఎక్కడ ఉంటాడో ఎక్కడి నుంచి వచ్చాడో అర్థం కానంత వేగంగా దూసుకొస్తాడో యువకుడు. తోడుగా సింహం, వరాహం వెంట వచ్చి అడవులో కాచుకున్న దుర్మార్గుల భరతం పట్టేందుకు కాపు కాస్తాయి. శ్రీవిష్ణు నామాల సాక్షాత్కారం జరిగిన ఈ అద్భుత సంఘటన వెనుక ఉన్న రహస్యం ఏంటో తెలుసుకోవాలంటే హైందవ చూడాలి. ప్యాన్ ఇండియా భాషల్లో తీస్తున్న ఈ ఫాంటసీ థ్రిల్లర్ విడుదల తేదీ ఇంకా నిర్ణయించలేదు కానీ కాన్సెప్ట్ అయితే ఆసక్తికరంగా ఉంది. ఇప్పుడున్న ట్రెండ్ కు తగ్గట్టే సాయిశ్రీనివాస్ చేసుకుంటున్న సెలక్షన్ కోరుకున్న ఫలితాలు ఇచ్చేలా ఉంది. భైరవం కూడా గుడి బ్యాక్ డ్రాప్ లోనే జరగడం గమనార్హం.




# ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటివరకూ చేయలేదు



తొలిఅడుగు,, సినిమా విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈనెల 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "-ఇప్పటివరకూ చాలా సినిమాలు చేశాను. 'సంక్రాంతికి వస్తున్నాం' నాకు చాలా స్పెషల్. గోదారి గట్టు పాట అందరికీ రీచ్ అయ్యింది. నేను ఎయిర్ పోర్ట్ లో కనిపిస్తే ప్రతి ఒక్కరూ నాతో ఫోటో తీసుకుంటున్నారు. అది ఆ పాటకి వచ్చిన రీచ్. ఆ సాంగ్ ఒక వైల్డ్ ఫైర్‌లా పాకింది. -తెలుగులో నాకు ఇప్పటివరకూ సరైన డ్యూయెట్ సాంగ్ పడలేదు. ఆ లోటు గోదారి గట్టు పాటతో తీరింది. వెంకటేష్ లాంటి బిగ్ హీరోతో ఇంత అద్భుతమైన సాంగ్ చేయడం అది ఇంత వైరల్ హిట్ కావడం ఆనందంగా వుంది. అలాగే సినిమాలో పాటలన్నీ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. పాటలు హిట్ అయితే సగం సినిమా పాసైపోయినట్లే. ట్రైలర్ ఆ అంచనాలని మరింతగా పెంచింది. ఇది అందరూ ఎంజాయ్ చేసే సినిమా. సినిమాలో నేను చేసిన భాగ్యం.. మామూలు క్యారెక్టర్ కాదు. కత్తిమీద సాములాంటి క్యారెక్టర్. కొంచెం బ్యాలెన్స్ తప్పినా కష్టమే. ఇంతకుముందు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. ఆడియన్స్ చూస్తున్నప్పుడు జాలి పుట్టే క్యారెక్టర్. -హీరో వెంకటేష్‌లో ఎమోషన్స్ అన్నీ సహజంగా వుంటాయి. ఆయన టైమింగ్ అద్భుతం. ఆయనతో కలసి నటించడం మామూలు విషయం కాదు. అయితే ఆయన చాలా ప్రోత్సహించేవారు.

# హ్యాట్రిక్ సిరీస్ వేటలో మ్యాచ్‌లన్నీ రాజ్‌కోట్ లోని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతాయి

తొలిఅడుగు, రాజ్‌కోట్: గతేడాది ముగిసిన టీ20 ప్రపంచకప్ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్, వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లను గెలుచుకుని జోరు మీదున్న భారత మహిళల జట్టు మరో సమరానికి సిద్ధమైంది. శుక్రవారం నుంచి రాజ్‌కోట్ వేదికగా ఐర్లాండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా తొలి వన్డే జరుగనుంది. గత రెండు సిరీస్‌లను దక్కించుకుని జోరు మీదున్న టీమ్ఇండియా.. ఐర్లాండ్‌నూ చిత్తు చేసి హ్యాట్రిక్ సాధించాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి భారత్‌లో జరగాల్సి ఉన్న మహిళల వన్డే వరల్డ్‌కప్ జరుగనున్న నేపథ్యంలో జట్టులో చోటు ఆశిస్తున్న యువ క్రికెటర్లకు, తమ స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు సీనియర్లకు ఈ సిరీస్ సదావకాశం. భారత్‌తో తొలిసారి ద్వైపాక్షిక సిరీస్ ఆడుతున్న ఐర్లాండ్.. ఆతిథ్య జట్టుకు పోటీనిచ్చేందుకు సిద్ధమైంది.



**మంధాన.. జోరు సాగనీ..**

ఈ సిరీస్‌లో రెగ్యులర్ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన జట్టును నడిపించనుంది. ఇటీవలి కాలంలో పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో ఆమె మంచి ఫామ్‌లో ఉంది. వరుసగా ఐదు అర్ధ శతకాలు సాధించిన ఆమె జోరు కొనసాగించాలని చూస్తోంది. షఫాలీ వర్మకు ఈ సిరీస్‌లోనూ చోటు దక్కని నేపథ్యంలో ప్రతీకతో కలిసి మంధాన ఇన్నింగ్స్‌ను ఆరంభించనుంది. టాపార్డర్‌లో హర్మన్‌ప్రీత్ లేకపోవడంతో మంధాన, ప్రతీకతో పాటు వెస్టిండీస్ సిరీస్‌లో తొలి శతకం సాధించిన హర్లీన్ డియోల్‌పై మరింత భారం పడనుంది. జెమీమా రోడ్రిగ్స్, వికెట్ కీపర్ బ్యాటర్ రీచా ఘోష్ కూడా తలా ఓ చేయి వేస్తే ఐర్లాండ్ బౌలర్లకు తిప్పలు తప్పవు.

**యువ బౌలర్లు సత్తా చాటేనా?**

హర్మన్‌ప్రీత్‌తో పాటు సీనియర్ పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్‌కూ విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో పేస్ బాధ్యతలను యువ పేసర్లు టిటాస్ సాధు, సయిమా ఠాకూర్ మోయనున్నారు. విండీస్‌తో టీ20 సిరీస్‌లో 13 వికెట్లు పడగొట్టిన సాధు.. తన స్వింగ్, పేస్‌తో మరోసారి సత్తా చాటాలని భారత్ ఆశిస్తోంది. ఇప్పటిదాకా 8 వన్డేలాడి 7 వికెట్లు పడగొట్టిన సయిమా కూడా జట్టులో స్థానం సుస్థిరం చేసుకునేందుకు ఈ సిరీస్ చక్కని అవకాశం. వైస్ కెప్టెన్‌తో పాటు స్పిన్ బాధ్యతలను మోయనున్న దీప్తి శర్మకు ప్రియా మిశ్రా, తనూజా ఏ మేరకు అండగా నిలుస్తారనేది చూడాలి.

**పోటీనిచ్చేనా..**

భారత్‌తో ఇంత వరకు జరిగిన 12 వన్డేలలో ఒక్కదాంట్లోనూ గెలవని ఐర్లాండ్.. ఈ సిరీస్‌లో అయినా మంధాన సేనకు గట్టి పోటీనివ్వాలని పట్టుదలతో ఉంది. కెప్టెన్ గాబీ లూయిస్, ఆల్‌రౌండర్ ఒర్లా ప్రెండర్‌గస్ట్, లీ పాల్, అర్లైన్ కెల్లీ ఆ జట్టులో కీలకం. స్వదేశంలో పటిష్టంగా ఉండే భారత్‌ను ఐర్లాండ్ ఏ మేరకు ఎదుర్కుంటుందనేది ఆసక్తికరం.

# కౌంటీల్లో కోహ్లీ!




తొలిఅడుగు, ఢిల్లీ: ఇటీవల పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శలు ఎదుర్కుంటున్న టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దేశవాళీలో ఆడాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. సుమారు పదేండ్లుగా దేశవాళీ వైపు కన్నెత్తి చూడని కోహ్లీ.. ఈ ఏడాది ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు మాత్రం తన మనసు మార్చుకున్నట్టు తెలుస్తోంది. కానీ భారత్‌లో కాకుండా ఇంగ్లండ్ కౌంటీలలో ఆడాలని విరాట్ నిశ్చయించుకున్నట్టు సమాచారం. జూన్ 20 నుంచి మొదలుకాబోయే టెస్టు సిరీస్‌కు ముందు కోహ్లీ.. కౌంటీలు ఆడనున్నాడని తెలుస్తోంది. ఒకవేళ ఐపీఎల్-2025లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ప్లేఆఫ్స్‌కు వెళ్తే అతడు కనీసం రెండు వారాల పాటు అయినా కౌంటీలు ఆడతాడని, లీగ్ దశలోనే వెనుదిరిగితే సుమారు నెల రోజుల పాటు కౌంటీలకు కేటాయించనున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఒకవేళ కోహ్లీ గనక కౌంటీలలో ఆడితే ఇంగ్లండ్ పరిస్థితులకు అలవాటు పడేందుకు అవి అతడికి ఎంతగానో ఉపయోగపడతాయి.

# మనీశ్‌పాండే, అశ్రిత దూరం దూరం!



తొలిఅడుగు, బెంగళూరు: టీమ్ఇండియా క్రికెటర్ల వైవాహిక జీవితం ఒడిదొడుకుల పయనంగా సాగుతున్నది. ఇప్పటికే స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా తన భార్య నటాషా స్టాన్కోవిచ్‌తో తెగదెంపులు జరుగగా, యజువేంద్ర చాహల్, ధనశ్రీ మధ్య విబేధాలు పొడచూపగా, తాజాగా మరో జంట ఈ జాబితాలో చేరింది. మనీశ్‌పాండే, అశ్రిత శెట్టి విడాకులు తీసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకరికొకరు సోషల్‌మీడియా ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో చేసుకోవడం దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నది. 2019 డిసెంబర్ 2 ఒక్కటైన మనీశ్, అశ్రిత గత కొన్ని రోజులుగా విడివిడిగా ఉంటున్నారు. అశ్రిత తన సోషల్‌మీడియాలో మనీశ్ ఫొటోలు తీసేయగా, మనీశ్ కూడా అదే పని చేస్తూ అన్‌ఫాలో చేశాడు. టీమ్ఇండియా తరఫున 29వన్డేలు, 39 టీ20లు ఆడిన మనీశ్ ఫామ్‌లేమితో సతమతమవుతున్నాడు. ఇటీవల జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో ఐదు మ్యాచ్‌లు ఆడి 117 పరుగులకే పరిమితమయ్యాడు.

# క్వార్టర్స్‌కు రాజస్థాన్, హర్యానా విజయ్ హజారే ట్రోఫీ



తొలిఅడుగు, వడోదర: దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో రాజస్థాన్, హర్యానా క్వార్టర్స్ బెర్తును ఖాయం చేసుకున్నాయి. గురువారం వడోదరలో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్.. 19 పరుగుల తేడాతో గెలిచింది. రాజస్థాన్ ఓపెనర్ అభిజీత్ తోమర్ (111) శతకంతో కదం తొక్కగా కెప్టెన్ లోమ్రర్ (60) రాణించడంతో ఆ జట్టు 47.3 ఓవర్లలో 267 పరుగులు చేసింది. తమిళనాడు మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (5/52) ఐదు వికెట్లతో మెరిశాడు.

కానీ ఛేదనలో తమిళనాడు 47.1 ఓవర్లలో 248 పరుగులకే చేతులెత్తేసింది. మరో మ్యాచ్‌లో హర్యానా.. 72 పరుగుల తేడాతో బెంగాల్‌ను చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన హర్యానా.. నిర్ణీత ఓవర్లలో 298/9 పరుగులు చేసింది. బెంగాల్ తరఫున ఆడుతున్న టీమ్ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ (3/61) మూడు వికెట్లు పడగొట్టాడు. కానీ బెంగాల్ 226 పరుగులకే కుప్పకూలింది. క్వార్టర్స్‌లో హర్యానా.. గుజరాత్‌తో తలపడనుండగా, రాజస్థాన్ విదర్భతో తలపడనుంది.

# సాత్విక్ జోడీ ముందంజ




తొలిఅడుగు, కౌలాలంపూర్: భారత బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మలేషియా ఓపెన్‌లో క్వార్టర్స్‌కు చేరుకుంది. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో భారత ద్వయం 21-15, 21-15తో మలేషియాకే చెందిన అజ్రిన్ అయూబ్-టాన్ వి కియోంగ్‌ను ఓడించింది. వరుస గేమ్‌లను గెలుచుకున్న భారత షట్లర్లు.. 43 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించారు.

సాత్విక్-చిరాగ్ మినహా మిగిలిన భారత షట్లర్లు ప్రిక్వార్టర్స్‌లోనే ఇంటిబాట పట్టారు. హెచ్‌ఎస్ ప్రణయ్, మాళవిక బన్సోద్, క్రాస్టో-ధ్రువ్ జోడీ రౌండ్ ఆఫ్-16లోనే నిష్క్రమించింది.